క్లుప్తంగా

శక్తిపథ ఆంజనేయునికి పూజలు


పూజలందుకుంటున్న స్వామివారు


శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని జగన్నాథ స్వామి ఆలయంలో కొలువైన శక్తిపథ ఆంజనేయ స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెంట వంశానికి చెందిన అర్చకులు స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించారు.

ఘనంగా తిరునక్షత్ర మహోత్సవం


పూజలు చేస్తున్న అర్చకులు

గార: విష్ణుక్షేత్రం శ్రీకూర్మనాథాలయంలో భగవత్ రామానుజ తిరునక్షత్ర మహోత్సవం వైభవంగా జరిగింది. ఆస్థాన మంటపంలో రామానుజ విగ్రహమూర్తిని కొలువుదీర్చి ప్రధానార్చకులు చామర్తి సీతారామనృసింహాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామానుజ జీవిత ఘట్టాలను అర్చకులు వివరించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు శ్రీభాష్యం పద్మనాభాచార్యులు, కిషోర్‌బాబు, శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శివకామేశ్వరుడు


పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధిలో లలితా సహిత శివకామేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని చందనంతో అభిషేకం చేసి తలపాగాతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణం జరిగింది. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

నిర్దేశిత కొలతల్లో పనిచేయాలి


మాట్లాడుతున్న ఏపీఓ శోభాదేవి

ఎచ్చెర్ల: ఉపాధి వేతనదారులు నిర్దేశిత కొలతల్లో పనులు చేపడితే కూలి గిట్టుబాటు అవుతుందని ఏపీఓ శోభాదేవి అన్నారు. మంగళవారం పొన్నాడలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేతనదారులు సమయ పాలన పాటించాలన్నారు. పని ప్రదేశంలో జియో ట్యాగింగ్ చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రణస్థలంలో 'గడపగడపకు' నేడు


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ

రణస్థలం: మండలంలోని రణస్థలం–1 గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.ధనుంజయరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల వారీగా సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను సిద్ధం చేయాలన్నారు. వలంటీర్లు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ గణేష్, హనుమంతు కిరణ్‌కుమార్

శ్రీకాకుళం అర్బన్: ప్రజలకు సేవ చెయ్యటం వరమని శ్రీకాకుళం ఒకటో పట్టణ ఎస్‌ఐ బలివాడ గణేష్ అన్నారు. నగరంలోని సూర్య మహల్ కూడలి వద్ద న్యూ బ్లడ్ బ్యాంకు శ్రీకాకుళం, జిల్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకుడు హనుమంతు కిరణ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం 600 మజ్జిగ ప్యాకెట్లను బాటసారులకు అందజేశారు. కార్యక్రమంలో న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు సభ్యులు డాక్టర్ మణికంఠ, ఉమా శంకర్, శ్రీ శ్రీ ఫౌండేషన్ శ్రీకాంత్, సతీష్, జిల్ ఫౌండేషన్ సభ్యులు సత్యసాయి, సాయి, శివ, సంతోష్, జేసీ ఐ గ్రీన్ సిటీ మణిశర్మ, వీరభద్ర, సామాజిక కార్యకర్త చిన్నారి ట్వింక్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- దళారీ వ్యవస్థకు చరమగీతమే జగనన్న ధ్యేయం
- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


ముషినివలసలో పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతి పథకం మధ్యవర్తి లేకుండా నేరుగా పేదల బ్యాంకు ఖాతాలకు జమ చేయడమే జగనన్న లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం పున్నాం సచివాలయం పరిధిలోని ముషినివలస, రౌతుపేట, కొప్పలపేట పున్నాం, బూటుపేట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. అర్హతలు ఉండి ఇంకా ఎవరికైనా పథకాలు అందకపోతే గ్రామ వలంటీర్లు, సచివాలయం సిబ్బందిని సంప్రదించాలన్నారు. ముషినివలసలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి బావిని పూడ్చివేయాలని, రౌతుపేటకు రహదారి సౌకర్యం కల్పించాలని, సీసీ కాలువలు నిర్మించాలని సర్పంచ్ చందక శారద, చందక సతీష్, మహేశ్వరరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి బలరాం, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు కుమరాపు రమేష్‌నాయుడు, నాయకులు బూరాడ వెంకటరమణ, దేవగుప్తాపు శ్యామలదేవి, రవికుమార్, సూర్యనారాయణ, గుడివాడ నాగేశ్వరరావు, కుమరాపు శ్రీనివాసరావు, డమరసింగి ఆదినారాయణ, ఈశ్వరరావు, మునకపాటి ఆదిత్యవర్మరాజు, కూర్మారావు, మండల బూత్ కమిటీ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, ఎంఎంఎస్ అధ్యక్షురాలు వాన ప్రమీల, మహిళా కన్వీనర్ కంది రమాదేవి, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, ఏఈఈలు కె.తిరుపతిరావు, బగాది భాగ్యలక్ష్మి, సత్యనారాయణ, కార్యదర్శి వెంకటనాయుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిగా ఎమ్మెల్యే

జి.సిగడాం: రౌతుపేట ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. జగనన్న గోరుముద్ద, ఉపాధ్యాయులు పనితీరుపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న యోగాచార్య నాగేశ్వరరావు

శ్రీకాకుళం కల్చరల్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, ప్రతిఒక్కరూ యోగ సాధన చేయాలని యోగా గురువు మావూరి నాగేశ్వరరావు కోరారు. గూనపాలెంలోని 2వ లైన్‌లో రాజీవ్ పార్కు ఎదురుగా యోగా కేంద్రాన్ని, తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరాత్మానంద స్వామి మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన విధానంలో యోగా అత్యవసరమని పేర్కొన్నారు. యోగా నిర్వాహకురాలు గుంపన లక్ష్మి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 6 నుంచి 7 వరకు తరగతులు జరుగుతాయని, ఆసక్తి గల వారు 9959487537 నంబరుకు ఫోన్ చేయాలని కోరారు. ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, షట్‌క్రియలు, నేత్రసాధన, ధ్యానం, యోగాథెరపీ నేర్పిస్తామని వివరించారు. కార్యక్రమంలో మహిళా యోగా కన్వీనర్ తంగి స్వాతి, కె.నాగలక్ష్మి, కొంక్యాన మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సోషల్ ఆడిట్


శిక్షణలో మాట్లాడుతున్న ఎంఈఓ ఈశ్వరరావు

లావేరు: ప్రభుత్వ పాఠశాలల్లో సోషల్ ఆడిట్ సక్రమంగా నిర్వహించాలని ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు అన్నారు. బెజ్జిపురం హైస్కూల్లో మంగళవారం హెచ్‌ఎంలకు సోషల్ ఆడిట్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. డీఆర్‌పీ వసంత రాజారావు పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యా సామర్థ్యాలు, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల ఆరోగ్యం, మనబడి నాడు నేడు పనుల నిర్వహణ తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం ఎం.మాధవీలత, ఎంఐఎస్ మండల కో–ఆర్డినేటర్ జి.చంద్రశేఖర్, హెచ్‌ఎంల సంఘం ప్రధాన కార్యదర్శి వి.సత్యనారాయణ, డీఆర్‌పీ వి.రాజారావు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.డేనియల్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

దోమలవ్యాప్తిని అరికడదాం


మలేరియా దినోత్సవ ర్యాలీ

శ్రీకాకుళం కల్చరల్: ప్రపంచ మలేరియా దినం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌క్రాస్ పరిపాలన భవనం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా నివారణాధికారి డాక్టర్ పి.సత్యనారాయణ మాట్లాడుతూ మలేరియా నివారణ, దోమల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్ వ్యాధి నివారణాధికారిణి డాక్టర్ ఎన్.అనూరాధ మాట్లాడుతూ మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు ఎప్పటికప్పుడు పాటించాలని కోరారు. అనంతరం ఏడురోడ్ల కూడలి వరకు చైతన్యర్యాలీ చేపట్టారు.

మారుమూల ప్రాంతాల్లో మెరుగైన వైద్యం

సారవకోట: మారుమూల ప్రాంతాలకు ఫ్యామిలీ డాక్టర్ విధానంతో మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యమని ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ లక్ష్మీతులసి అన్నారు. బుడితి గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 108 వాహనం ద్వారా మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైద్యులు వాన దేవిక, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్, హెచ్ఏ రామారావు, 108 సిబ్బంది ఉన్నారు.


సారవకోట: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న నోడల్ అధికారి లక్ష్మీతులసి

ఫ్యామిలీ డాక్టర్ సేవలను వినియోగించుకోండి

నరసన్నపేట: మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్యామిలీ డాక్టర్ సేవలను సచివాలయ పరిధిల్లో అందిస్తున్నామని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని మాకివలస వైద్యాధికారి శిరీష అన్నారు. నరసన్నపేటలోని నాయుడు వీధిలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ సేవలను నిర్వహించారు. ప్రతీ నెలలో సచివాలయానికి రెండు సార్లు వస్తామని, రోగులు వినియోగించుకోవాలని కోరారు. వార్డు సభ్యుడు బీఎల్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు సహకరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ కామేశ్వరరావు

పాతపట్నం: పాతపట్నం గ్రామ దేవత నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలు మే 21 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నామని, వాటికి సంబంధించి ఉత్సవ కమిటీలు సహకారంతో అందరం కలిసి పని చేయాలని ఎస్‌ఐ టి.కామేశ్వరరావు అన్నారు. బ్రాహ్మణవీధి కూడలిలో ఉన్న కేఎస్‌ఎం ప్లాజాలో అమ్మవారి ఉత్సవాలపై గ్రామ పెద్దలతో మంగళవారం పోలీసులు సమావేశం నిర్వహించారు. శానిటేషన్, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, అంబులెన్స్ సేవలపై చర్చించారు. ప్రధాన కమిటీకి అనుబంధంగా అన్ని కమిటీలు పనిచేయాలన్నారు. ఎస్‌ఐ మాట్లాడుతూ కమిటీలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ.. ప్రజలు, భక్తులకు అందుబాటులో ఉండాలన్నారు. తొమ్మిది రోజులపాటు పోలీసులు అందుబాటులో ఉంటూ ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తారన్నారు. వీధుల్లో యువకుల సహకారంతో కమిటీలు వేసి, ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు. ప్రధాన రహదారిపై పశువులు, పందులు తిరగకుండా చూడాలన్నారు.

వైఎస్సార్ సీపీ నేతకు పరామర్శ

లావేరు: మురపాక గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు తేనేల మంగయ్యనాయుడు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, గుమడాం ఉప సర్పంచ్ దురగాసి ధర్మారావు, నాయకులు ముప్పిడి శ్రీరాములు, పెయ్యల లక్ష్మణరావు, చిత్రి విజయ్‌కుమార్‌లు మంగళవారం పరామర్శించారు.

అప్పాపురంలో 'జగనన్నే మా భవిష్యత్'


పథకాలు వివరిస్తున్న సర్పంచ్, నాయకులు

లావేరు: మండలంలోని అప్పాపురంలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ జగ్గురోతు నాగరత్నం, నాయకులు జగ్గురోతు సత్యనారాయణ, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి పథకాలు వివరించారు. జగనన్న స్టిక్కర్లను అతికించారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్‌ఎంపురం పెద్దచెరువుకు మడ్డువలస రిజర్వాయర్ ఫేజ్–2లో మిగులు జలాలు తరలించి మినీ రిజర్వాయర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.వి.సత్యనారాయణ అన్నారు. ఎస్‌ఎంపురంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌లను రైతులు శాశ్వతంగా గుర్తుంచుకుంటారని చెప్పారు. ఈ రిజర్వాయర్ వల్ల ఎస్‌ఎంపురం, ఫరీదుపేట, కేశవరావుపేట, కనిమెట్ట ప్రాంతాల పరిధిలోని 500 ఎకరాల్లో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. స్థానికంగా భూ గర్భజలాలు వృద్ధి చెందుతాయని చెప్పారు. పనులు సకాలంలో జరిగేలా ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

జి.సిగడాం: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ మీసాల సత్యవతి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం కొప్పలపేట, రౌతుపేట గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి బోర్లు పాడైనట్లు సమాచారం వచ్చిన 24 గంటల్లో పని పూర్తి చేసి నీరు అందిస్తామన్నారు. ప్రతి పల్లెకు జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల నాయకులు బూరాడ వెంకటరమణ, మక్క వెంకటిసాయి, చందక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

ఎల్.ఎన్.పేట: ఎమ్మార్పీ ధరలకే సరుకులను విక్రయించాలని జిల్లా తూనికలు, కొలతల శాఖాధికారి రాజారమేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం తూనికలు చేపట్టే కాటాలకు రాజారమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది సీళ్లు వేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ ఏడాది కాటాలకు సీళ్లు తప్పనిసరిగా వేయించుకోవాలని వ్యాపారులకు సూచించారు.

విద్యార్థుల్లో సేవాభావం అవసరం


మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థుల్లో సేవాభావం అవసరమని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల యూనిట్–7 ఆధ్వర్యంలో ఎచ్చెర్లలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల స్థితిగతులు, ప్రగతి, సమస్యలను ప్రత్యేక సేవా శిబిరాల వల్ల విద్యార్థులకు తెలుస్తాయని చెప్పారు. ప్రస్తుతం ఎచ్చెర్ల మండలంలో వర్సిటీ ఆధ్వర్యంలో మూడు శిబిరాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీహెచ్‌ఏ రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ టి.సత్యనారాయణ, సర్పంచ్ టి.జయలక్ష్మి, ప్రోగ్రాం అధికారి భవాని పాల్గొన్నారు.

అరిణాం అక్కివలసలో వైద్య శిబిరం..

అంబేడ్కర్ వర్సిటీ జాతీయ సేవాపథకం రెండో యూనిట్ ప్రత్యేక శిబిరం అరిణాం అక్కివసలో మంగళవారం నాలుగో రోజుకు చేరుకుంది. పీఏఎస్ రామ్మోహన్ ఆస్పత్రి బృందం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పీఓ డి.తాతారావు, సర్పంచ్ అంబటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన..

అంబేడ్కర్ వర్సిటీ జాతీయ సేవాపథకం ఆరో యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం కొనసాగుతోంది. న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జేకేఎల్ సుజాత దిశా చట్టం, బాల కార్మిక, మానవ అక్రమ రవాణా చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రోగ్రాం అధికారి గుండ స్వామి, సర్పంచ్ దుంప అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుకు ప్రాధాన్యం


రైతులకు నవధాన్యాల విత్తనాలు అందజేస్తున్న డీపీఎం రేవతి

ఎచ్చెర్ల క్యాంపస్: భూ సారం పెంపునకు దోహదపడే నవధాన్యాల సాగుకు రైతులు ప్రాధాన్యమివ్వాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు డీపీఎం పి.రేవతి సూచించారు. జరజాం గ్రామంలో రైతులకు మంగళవారం నవధాన్యాలు పంపిణీ, నవధాన్యాల సాగు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన పంటకు ముందు నవధాన్యాలు సాగు చేయాలన్నారు. 40 నుంచి 45 రోజుల సాగు అనంతరం దుక్కి దున్నాలని, లేదంటే పంటను పశువుల దాణాగా వినియోగించాలని చెప్పారు. ఇలా చేయడం వల్ల భూమిలో తేమశాతం, నత్రజని పెరుగుతాయన్నారు. కలుపును అరికట్టవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంతో యాజమాన్య ఖర్చులు తగ్గి మెరుగైన దిగుబడులు వస్తాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ట్రైనర్లు ప్రకాష్, హేమసుందర్, లీడ్ ఫార్మర్ గొలివి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి


నారాయణ తిరుమలలో శంకరాచార్యులకు అభిషేకాలు


ఉపనిషన్మందిరం ఆధ్వర్యంలో ఊరేగింపు


శంకరాచార్యులు చిత్రపటానికి పూజలు చేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు


కాలభైరవ పీఠం దేవాలయంలో..

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పలు చోట్ల జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నారాయణ తిరుమల ఆలయం ఆధ్వర్యంలో శంకరాచార్యుల విగ్రహానికి అభిషేకాలు, పూజలు చేశారు. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్తోత్రపారాయణలు నిర్వహించారు.

- గుజరాతిపేటలోని రాజరాజేశ్వరీ లలితా మహాత్రిపురసుందరి దేవీపీఠం ఆధ్వర్యంలో ఉమాలక్ష్మేశ్వరాలయం నుంచి పీఠం వరకు శంకరాచార్యుల చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. నిర్వాహకులు పెంట రామచంద్రశేఖరశర్మ, వశిష్ట శర్మల ఆధ్వర్యంలో గురుపాదుకార్చన, వేద పారాయణలు జరిగాయి. కార్యక్రమంలో సీహెచ్ శ్రీనివాసశర్మ, బి.జగదీశ్వరశర్మ, రామకృష్ణశర్మ, శివకామేశ్వరశర్మ, సుసరాపు దుర్గాప్రసాద్‌శర్మ, భాస్కరభట్ల శ్రీరామశర్మ పాల్గొన్నారు.
- ఉపనిషన్మందిరం సభ్యుల ఆధ్వర్యంలో శంకరాచార్యుల చిత్రపటాన్ని పల్లకీలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. కోదండరామాలయం నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు తిరువీధి జరిగింది. అనంతరం తెన్నేటి విక్రమశర్మ శంకరుల ఆత్మబోధ నిర్వహించగా కొటికలపూడి అన్నమయ్య వేదపారాయణ చేశారు. కార్యక్రమంలో మందిరం సభ్యులు నిష్టల నర్సింహమూర్తి, కామేశ్వరరావు, పి.వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- కంపోస్టుకాలనీ వద్ద విశ్వబ్రాహ్మణ సంక్షేమ భవనంలో ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి ధనుంజయ ఆచారి, భవననిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంతెన హరినాథ్ ఆచారి, కోశాధికారి అనుకోజు శ్రీధర్ ఆచారి, గౌరవాధ్యక్షులు గాడి గణపతి ఆచారి, నల్లబాటి కృష్ణమూర్తి ఆచారి, జంజులూరి రామారావు ఆచారి, నాబిల్లి రామలింగం ఆచారి, సింహాద్రి శ్రీనివాసరావు ఆచారి పాల్గొన్నారు.


చిన్మయిమిషన్‌లో..

శ్రీకాకుళంకల్చరల్: బలగ నాగావళి నది తీరంలోని బాలా త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో శంకరాచార్యుల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటానికి పూజలు చేసి స్తోత్ర పారాయణం చేశారు. ఏపీహెచ్‌బీ కాలనీలోని చిన్మయిమిషన్ ఆధ్వర్యంలో శంకరాచార్యుల జయంతి జరిగింది. స్వామి పరాత్మానంద సరస్వతి ఆధ్వర్యంలో శంకరాచార్యులు చిత్రపటానికి పూజలు చేశారు.

గరిష్ట వేతనం పొందండి


నరసన్నపేట: వేతనదారులతో మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు

నరసన్నపేట: వేతనదారులు అందరూ సమయపాలన పాటించాలని కొలతల ప్రకారం పనిచేసి గరిష్ట వేతనం పొందాలని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు అన్నారు. మండలంలోని దేవాది వద్ద మబగాం చానల్‌లో ఉపాధి పనులను మంగళవారం పరిశీలించారు. రోజుకు 7 గంటలు పనిచేయాలని, కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు రూ.270 వేతనం వస్తుందన్నారు. రోజుకు రూ.200 వస్తుందని వేతనదారులు చెప్పగా.. మరింత బాగా పనిచేస్తే పూర్తి వేతనం వస్తుందని పీడీ అన్నారు. పనులు బాగా చేయించాలని ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లుకు ఆదేశించారు. ఏపీఓ యుగంధర్, మండల ఇంజినీర్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పనులు సక్రమంగా చేయాలి..

సరుబుజ్జిలి: ఉపాధి పనులు రెండుపూటలా చేయాలని ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్ తెలిపారు. షళంత్రి చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి పనులు పరిశీలించారు. మస్తర్లు ఎన్‌ఎంఎస్ యాప్ ద్వారా మాత్రమే పంపించాలని సూచించారు. వేతనదారుల ఫొటోలు పనిచేసే ప్రదేశం నుంచే అప్‌లోడ్ చేయాలని తెలిపారు.

నేడు వాహనాల వేలం

పాతపట్నం: ఈ నెల 26న ప్రహరాజపాలెంలో ఎస్‌ఈబీ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నట్లు ఎస్‌ఈబీ సీఐ వై.లక్ష్మునాయుడు మంగళవారం తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఉదయం 9 గంటలకు పాల్గొనవచ్చని చెప్పారు.